

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అంజయ్య

## దళిత బంధుతో దళితుల జీవితాల్లో వెలుగులు

- ఎన్నికల తర్వాత తుంగతుర్తి నియోజక వర్గంలో దళితులందరికీ దళిత బంధు
- ఎంపీపీ అంజయ్య

అడ్డగూడూరు, నవంబర్ 7 : దళిత బంధుతో దళితుల జీవితాల్లో వెలుగులు నిండుతున్నట్లు ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ దళితులు ఆర్థికంగా ఎదుగాలనే ఉద్దేశ్యంతో దళిత బంధు పథకం తీసుకువచ్చినట్లు తెలిపారు. తిరుమలగిరిలో జరిగిన సమర శంఖారావం సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ ఎన్నికలు పూర్తవగానే తుంగతుర్తి నియోజక వర్గంలోని దళితులందరికీ దళిత బంధు పథకం అందించనున్నట్లు ప్రకటించడంపై కృతజ్ఞతలు తెలిపారు. సీఎం ప్రకటనతో 15 వేల కుటుంబాలకు లబ్ధి చేకూరనున్నట్లు చెప్పారు. దళిత బంధు అందరికీ వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి, నాయకులు శ్రీరాముల అయోధ్య, బాలెంల విద్యాసాగర్, గజ్జెల్లి రవి, బాలెంల అరవింద్, అలువాల శంకర్, బాలెంల బాబూమహజన్, బాలెంల సురేశ్, పోలేపాక అబ్బయ్య, బాలెంల జనార్దన్, అయోధ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం

అర్వపల్లి, నవంబర్ 7 : మండలంలోని వేల్పుచర్ల గ్రామానికి చెందిన ఖమ్మంపాటి సులోచన, సంపతి సుశీల అనారోగ్యంతో బాధపడుతుండడంతో మంగళవారం బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో చెరొక రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్, ఉప సర్పంచ్ రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ నరేశ్, కో-ఆర్డినేటర్ అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు సంపతి కిరణ్, మధుసూదన్, సాంబయ్య, ప్రశాంత్, సైదులు పాల్గొన్నారు.

# మోసపోయి గోస పడొద్దు

- మాయమాటలు చెప్పేవారికి ఓటుతో బుద్ధి చెప్పాలి
- అభివృద్ధిని ఆశీర్వదించండి
- మరో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి
- తిరుమలగిరి మండల ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

తిరుమలగిరి, నవంబర్ 7 : ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పేవారికి ఓటుతో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రజలను కోరారు. మోసపోయి గోస పడొద్దన్నారు. తుంగతుర్తి గడ్డపై మూడోసారి గులాబీ జెండా ఎగుర వేయాలని, నియోజక వర్గ ప్రజలు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. మంగళవారం మండలంలోని తొండ, మర్రికుంట, వెలిశాల, సిద్దిసముద్రం, మొండిచింతతండా, రాజానాయక్‌తండా, కోట్యానాయక్‌తండా, రాఘవపురం, గుండెపురి, కన్నారెడ్డికుంటతండా, బండ్లపల్లి, మాలీపురం గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పార్టీలకు అతీతంగా అభివృద్ధి జరిగినట్లు తెలిపారు. ప్రజలను ఏనాడు పట్టించుకోని వారు నేడు అభివృద్ధి చేస్తాం ఓటు వేయండని మాయమాటలు చెబుతున్నారు. వారి మాటలు నమ్మితే గోసపడుతామన్నారు. 30 ఏండ్లలో చేయలేని అభివృద్ధిని తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో చేసి చూపించినట్లు చెప్పారు. గ్రామాల్లో చెరువులు, కుంటలకు పూర్వవైభవం తెచ్చినట్లు వివరించారు. వచ్చిన నిధులన్నీ ప్రజల సంక్షేమం కోసం వెచ్చించినట్లు తెలిపారు. ఈ రోజు ప్రతి కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం వర్తింపజేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు.



తొండ గ్రామంలో రోడ్ షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

### గతంలో పాలించిన వారు కనీసం గ్రామాలకు కూడా రాలేదు

గతంలో పాలించిన పాలకులు కనీసం గ్రామాలు, ఆవాసాలకు వచ్చిన దాఖలాలు లేవన్నారు. తాను నిత్యం ఆవాస ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలు పరిష్కరించిన విషయం ప్రజలకు తెలుసన్నారు. నియోజక వర్గంలో రూ.6 వేల కోట్లతో సంక్షేమ అభివృద్ధి జరిగిందని చెప్పారు. నాడు కాలిబాటలు కూడా సక్రమంగా లేని తండాలు, ఆవాసాలకు నేడు బీటీ రోడ్లు, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందుతుందని వివరించారు. అలాగే పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాలు, ఆవాసాల్లో మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయగా, నేడు ఆవాస తండా పంచాయతీలు సైతం స్వయం సమృద్ధి సాధిస్తున్నట్లు చెప్పారు. ఎస్సారెస్పీ కాల్వల ద్వారా రెండు పంటలకు నీరు అందిస్తూ, అన్ని చెరువులు కుంటలు నింపడం వల్ల నేడు భూగర్భ జలాలు పెరిగి చెరువులు, కుంటలు నిండుకుండల్లా కనిపిస్తూ.. బీడు భూములు పచ్చని మాగాణిగా మారినట్లు తెలిపారు.



మర్రికుంటతండా పంచాయతీలో బీఆర్ఎస్ జెండాలతో ర్యాలీగా వస్తున్న ప్రజలు

### మరో అవకాశం ఇస్తే ఊహించని అభివృద్ధి

తనకు మరో అవకాశం ఇస్తే నియోజక వర్గాన్ని ఊహించని విధంగా అభివృద్ధి చేస్తామన్నారు, అలాగే బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా కేసీఆర్ బీమా, సౌభాగ్యలక్ష్మి, కేసీఆర్ ఆరోగ్య రక్ష, అన్నపూర్ణ పథకం, రైతు బంధు పెంపుతో పాటు, ఆసరా పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్ల పెంపు జరిగి నియోజక వర్గ ప్రజలకు మరింతగా సంక్షేమాభివృద్ధి జరుగుతుందన్నారు.

### అన్నదాతకు అండగా ఉన్నాం..

సమైక్య పాలనలో రైతులు అప్పులు చేసి పంట చేతికి రాక ఇబ్బందులు పడి ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకున్న పాపాన పోలేదు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతుల సమస్యలు గాలికి వదలకుండా సీఎం కేసీఆర్ దండుగ అన్న వ్యవసాయం పండులాగా మార్చినట్లు తెలిపారు. రైతు ఏ కారణం చేతనైనా చనిపోతే ఆ కుటుంబం వీధిన పడకుండా రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందేలా ప్రభుత్వమే ప్రీమియం కట్టి రైతు బీమా ఇస్తుందన్నారు. రాబోవు రోజుల్లోనూ అన్నదాతలకు మరింతగా ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ స్రవంతి, ఎంపీపీ స్నేహలత, జడ్పీటీసీ అంజలి, ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లే

- బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతను అఖండ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్‌లో 300 మంది చేరిక
- కొత్తజాల ప్రచారంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

రాజాపేట, నవంబర్ 7 : కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాలు కొని తెచ్చుకున్నట్లేనని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్‌తోనే సబ్బండ వర్గాలకు భరోసా అని తెలిపారు. మంగళవారం మండలంలోని జాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలకులు ఈ ప్రాంతానికి కనీసం లక్ష రూపాయల అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదన్నారు. అబద్ధాలకు కేరాఫ్‌గా నిలిచే కాంగ్రెస్ నాయకుల మాయ మాటలు విని మోసపోయి ఓటు వేస్తే మరోసారి గోస పడుతామన్నారు. గుక్కెడు మంచినీళ్ల కోసం పరితపించిన పల్లె ప్రజల దాహం తీర్చడానికి 5 వందల కిలోమీటర్ల దూరం నుంచి కాళేశ్వరం జలాలు తెచ్చి ఇంటింటికి అందించిన అపర భగీరథుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. బీఆర్ఎస్ సర్కార్ పాలనలో తాగు, సాగు నీటి కష్టాలు పోయి, నిరంతర విద్యుత్ అందించడంతో నాడు దండుగా అన్న వ్యవసాయం నేడు పండుగలా మారిందన్నారు. మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు.



రాజాపేట : కొత్తజాలలో వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

### రాజాపేటలో 300 మంది చేరిక..

మండల కేంద్రంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రాంచంద్రారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 300 మంది బీఆర్ఎస్‌లో చేరారు. సింగారం నుంచి నాయకులు కొవ్వూరి కరుణాకర్, తమ్మడి నాగరాజు, ద్వాప కుమార్, కుర్రారం నుంచి నాయకులు నీల నర్సయ్య, బొడ్డు భాస్కర్, పరశురాములు, ఎర్రగుంట కిషన్ చల్లూరు నుంచి తమ్మల బాలయ్యగౌడ్, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, సత్యనారాయణ, ఉప్పలయ్యతో పాటు వందలాది మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్లు గొల్లపల్లి రామ్‌రెడ్డి, అర్కాల గాల్‌రెడ్డి, చింతలపూరి వెంకట్‌రామ్‌రెడ్డి, సర్పంచులు ఠాకూర్ ధర్మేందర్ సింగ్, గుంటి మధుసూదన్‌రెడ్డి, మొగిలి ఇస్తారి, మండల సెక్రెటరీ జనరల్ సందిల భాస్కర్‌గౌడ్ గ్రామశాఖ అధ్యక్షుడు మహిపాల్, వీరేశం, తిరుమలేశ్, బిల్లకుదురు రాజు, తిరుపతిరెడ్డి, రమేశ్, రాజు, సురేశ్ పాల్గొన్నారు.



ఆలేరు రూరల్ : కొలనుపాకలో ఓట్లు అభ్యర్థిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కూతురు అంజని




గుండాల : మరిపడిగెలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ అమరావతిశోభన్‌బాబు



రాజాపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బొమ్మలరామారం : మల్యాలలో..



ఆత్మకూరు(ఎం)లో ప్రచారం చేస్తున్న నాయకులు



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని రెండో బూత్‌లో ప్రచారం చేస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ వెంకన్న



అడ్డగూడూరు : కంచనపల్లిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మోటకొండూర్ : రాయికుంటపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదయ్య, నాయకులు



తుర్కపల్లి : వెంకటాపురంలో ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి